తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# భిక్షగాడు

నిచ్చెనమెట్ల సుజాత

''ఏమండీ! చాలా రోజులయింది. గుడికి వెళదామా''

శ్రీమతి కోరిక తీసివేయలేకపోయాను. అందులో ఉదయం నుండి సాయంత్రం దాక వక్కతే ఇంట్లో ఉంటుంది. ఇలా ఎప్పుడైనా బయటకు తీసుకెళ్ళకపోతే విసుగు కలుగుతుంది. అందుకే 'సరే' అన్నాను.

దేవాలయం మెట్లనిండా, క్రిందా రకరకాల బిచ్చగాళ్ళు కూర్చుని ఉన్నారు.

''అమ్మా, అయ్యా! అనాధలకు ధర్మం చేయండి. పుణ్యం వస్తుంది.''

''కుంటివాన్ని బాబూ దయ చూడండి''

''గుడ్డిదాన్ని, అనాధని, పదిపైసలు వేయండి తల్లీ''


బిచ్చగాళ్ళ కేకలతో దేవాలయ ప్రాంతమంతా గోల గోలగా ఉంది. ఆ వాతావరణం నాకు చిరాకు కలిగించింది. ఛీఛీ దేవాలయ ప్రశాంతతను పాడు చేస్తున్నారు. ఆహ్లాదంగా ఉంటుందని ఇక్కడికి వస్తేమనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. ఈ బిచ్చగాళ్ళను తలచుకుంటే దేవాలయానికి రావాలంటే భయం వేస్తుంది.

బిచ్చగాళ్ళను తప్పుకుంటూ, వారి కేకలను పట్టించుకోకుండా దేవాలయంలోకి వెళ్ళబోయాను. మొదటి మెట్టు మీదికి మళ్ళింది నాదృష్టి.

ఇరవై అయిదేళ్ళుంటాయేమో అతనికి. బలంగానే ఉన్నా కళ్ళు మూట్టూ నీలి నీడలు పరచుకుని ఉండి కళ్ళు నీరసంగా కనిపిస్తున్నాయి నావైపు చూసి ''ధర్మం చేయిబాబూ'' అన్నాడు.

నాకు వళ్ళు మండింది.

''యువకుడివి. పనీపాటలు చేసుకుని బ్రతకరాదూ. ఇలా సోమరిగా అడుక్కుంటూ ఆత్మాభిమానం చంపుకోకపోతే'' అన్నాను.



''కడుపు నిండుగా ఉన్నవాళ్ళు ఎన్ని కబుర్లైనా చెబుతారులెండి ఇష్టమైతేదానం చేయండి. లేకపోతే వెళ్ళండి''

బిక్షగాడి సూటి జవాబుకు నా అహం దెబ్బతింది. కోపం వచ్చింది.

''అసలు నీలాంటి వాళ్ళవలననే దేశం ఇలా ఉంది. ఒంట్లో సత్తువ ఉన్న ప్రతివాడూ ఏదో ఒక పని చేసుకుంటే దేశానికిన్ని సమస్యలుండేవా. అసలు బిక్షం అడగటం నిషేధిస్తేనే గాని దేశం బాగుపడదు. అప్పుడు దేశాన్ని పట్టి పీడిస్తున్న సగం సమస్యలు తీరుతాయి'' అన్నాను ఉద్రేకంగా.

''సరే బాబూ. మీమాట వప్పుకుంటాను. నేను కూడా బికుకవృత్తి మానిపని చేస్తాను. మరి నాకు మీరేదయినా పని చూపగలరా'' అంటూ ప్రశ్నించాడు అతను.

నాకు పచ్చి వెలక్కాయ గొంతులో పడినట్లయింది. నామాట వెనక్కి తీసికుంటే ఎంత చులకన. విజిటింగ్ కార్డిచ్చి ఉదయం నన్ను

కుమారి కొల్లి అపర్ణ భరతనాట్య రంగ ప్రవేశం ఇటీవల న్యూయార్క్‌కు సమీపాన సఫర్న్ సీనియర్ హైస్కూలులో కన్నులవిందుగా జరిగింది. న్యూయార్క్ వాస్తవ్యులైన భారతీయ దంపతులు శ్రీ కొల్లి మురళీమోహనరావు, ఇందిరల కుమార్తె అపర్ణ. స్థానిక పద్మినీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ లో గత ఏడు సంవత్సరాలుగా ప్రఖ్యాత నటి, నర్తకి శ్రీమతి పద్మిని రామచంద్రన్ పర్యవేక్షణలో శ్రీ వి. కృష్ణకుమార్, శ్రీమతి చంద్రకళల వద్ద భరతనాట్యంలో శిక్షణ పొందింది. వందల సంఖ్యలో హాజరైన నాటి ప్రేక్షకులను అపర్ణ ప్రదర్శించిన రామాయణ శబ్దం, వర్ణం, తిల్లానా, నాగ నృత్యం విశేషంగా అలరించాయి. రకరకాల క్రీడలలో సైతం నిపుణత కలిగిన అపర్ణ హైస్కూల్లో ఆనర్స్ విద్యార్థిని.



అపర్ణను అభినందిస్తున్న గురువు శ్రీమతి పద్మిని

కలవమని చెప్పాను. "ఇంతకూ నువ్వేమయినా చదువుకున్నావా?" అడిగాను.

"ఇంటరు చదివానండి" అన్నాడతను.

అయితే ఇంకేం? కాస్త శ్రమ పడితేఏదో ఒక ఉద్యోగం ఇప్పించగలను అనుకున్నాను.

మరునాడు ఉదయమే వచ్చాడతను.

పేరడిగాను. 'రాములు అని చెప్పాడు. నేను ఆఫీసుకు ఆరోజుకు సెలవు పడేశాను.

రాములును వెంటబెట్టుకుని నాలుగైదు ప్రైవేట్ రఫర్మ్‌లకు తిరిగాను. ఎక్కడా ఖాళీలు లేవన్నారు.

నేను నిరుత్సాహ పడకుండా ఒక గవర్నమెంటు కాలేజీ చేరుకున్నాను.

ప్రిన్సిపాల్ నాకు తెలిసిన వాడే. బి.ఎ.లో నా క్లాస్‌మేట్. నేను వచ్చిన పని చెప్పాను. వాడు ఇబ్బందిగా ముఖం పెట్టి "ఏ పోస్టూ ఖాళీగా లేదోయ్" అంటూ అందరు పాడిన పాటే పాడాడు.

"అలా అనకు. ఏచిన్న ఉద్యోగమైనా సరే" అంటూ బలవంతం చేశాను. వాడు మొహమాట పడి "నువ్వేం అనుకోనంటే ప్యూను ఉద్యోగం ఖాళీగా ఉంది" అన్నాడు.

అదైనా పరవాలేదనిపించి, బయట నిలబడి ఉన్న రాములును పిలిచి చూపాను.

"ఇతని పేరు రాములు. ఇంటరు చదివాడు" అంటూ పరిచయం చేశాను.

తిరిగి వస్తుంటే రాములడిగాడు.

"బాబుగారూ. నాకు జీతమెంత వస్తుందండి"

"సుమారుగా నూరు రూపాయలు ఉండొచ్చు" అన్నాను.

"మరి అంత జీతంతో నేనూ, నా కుటుంబం ఎలా బ్రతగల మండి"

మొదట ఆశ్చర్యపోయినా తరువాత నన్ను నేనే తిట్టుకున్నాను. "రాములు గురించి ఆలోచించాను గాని రాములు కుటుంబం గురించి ఆలోచించలేదే.

"నువు పోషించే వారెవరెవరోయ్?"

"ఇద్దరు చెల్లెళ్ళు తల్లి అండి"

"వాళ్ళు ఏమైనా పని చేయరా"

"నా చెల్లెళ్ళిద్దరూ చిన్న పిల్లలండి. నా తల్లికి కాళ్ళు లేవు. ఆక్సిడెంటులో పోయాయి."

"అలాగా" ఏం చేయటమా అని నేను తీవ్రంగా ఆలోచించసాగాను.

నా మౌనం చూసి రాములన్నాడు.

"నూరు రూపాయల జీతముతో నలుగురు బ్రతకమంటే ఎలాగో మీరే చెప్పండి."

నాకు చిర్రెత్తుకొచ్చింది.

"భిక్షం అడుగుతూ మాత్రం ఎలా సంపాదిస్తావోయ్. వారందరిని పోషించటానికి"

"రోజుకు పది రూపాయలదాకా వస్తుంది. అవి గాక పోయేవాళ్ళు వేసే కొబ్బరి చిప్పలు అరటి పండు ముక్కలు మాకుంటాయి కదండి."

"ఈ ప్యూను ఉద్యోగంలో కూడా బాగానే సంపాదించవచ్చు. పై సంపాదన ఉంటుంది" అన్నాను అనునయంగా.

"లంచం తినమని మీరే ప్రోత్సహిస్తున్నారా మేష్టారూ. అలా డబ్బు సంపాదించేకంటే భిక్షం అడగటం మంచిది కదండి. ఇష్టం ఉన్న వాళ్ళు దానం. చేస్తారు. లేకుంటే లేదు. కాని బలవంతంగా డబ్బు తీసుకుని ఇతర్ల ఉసురు పోసుకోవడం ఎందుకు"

నాకు తల తిరిగి పోయింది. వీడు నాకే నీతులు చెబుతున్నాడు.

"నువ్వు చదివిన ఇంటరుకు ఏం ఉద్యోగం వస్తుందనుకుంటున్నావ్" కోపంగానే అడిగాను.

"ఇంతకంటె మంచి ఉద్యోగం రాదని నాకు తెలుసండి"

"అయితే మరిందులోనే చేరిపో"

"అలా అయితే నా ఒక్క పొట్టే నిండుతుందండి. నా వాళ్ళను గాలికి వదిలెయ్యమంటారా"

నాకో ఆలోచన స్ఫురించింది.

"నువ్వు ఉద్యోగం చేస్తుండు. నీ చెల్లెండ్లను భిక్షం అడుగుతూ ఉండమను" అంటుంటే నాకే అసహ్యమనిపించింది.

"ఏం బాబుగారు. మీరేగా భిక్షగాళ్ళను పట్టి జైల్లో వేయాలి అన్నారు. మళ్ళీ మా చెల్లెళ్ళను చేయమంటున్నారు. చిన్నప్పుడే సోమరిగా అదుక్కోవడం మరిగాక రేపు వాళ్ళెలా కష్టపడతారు."

ఈడ్చి చెంప మీద కొట్టినట్లయింది నాకు.

వెధవ గోల నేరక తలమీద పెట్టుకున్నాను.

ఇప్పుడు సమస్య మళ్ళీ మొదటికి వచ్చిందే! వీడికి చదువు ఎక్కువగా లేదు. వచ్చే ఉద్యోగం వీడి భుక్తికి సరిపోదు. మరి ఎలా ఈ సమస్యను పరిష్కరించటం.

## కవలలు

'వచన కవిత్వం నాకూ వచ్చు
కానీ
వాక్యాల్నెలా విరగ్గొట్టాలో
రాదు'
అన్నాదట ఒక వాజమ్మ

'వచనం చేయడం నాకూ వచ్చు
కానీ
ఎంతసేపు చేయాలో
రాదు'
అందట ఒక రాజమ్మ

—చివుకుల కృష్ణమూర్తి

ఒక ఆలోచన తట్టింది.

చూడు రాములు. నీకు పెద్ద ఉద్యోగాలు ఇప్పించే శక్తి నాకు లేదు. అదీగాక నీకు చదువు ఎక్కువగా లేదు. నాకు తోస్తున్న దొక్కటే. మా ఇంట్లో పని చేస్తావా. మా పిల్లలకు ట్యూషన్ చెప్పి, ఇంటిపనులు, నీళ్ళు తేవటం చేస్తే నెలకు నూట ఏభై ఇస్తాను. అది కూడా ఉదయం సాయంకాలం మాత్రమే. ఇక మిగిలిన సమయంలో నువ్వు ఫ్యూను ఉద్యోగం చేయి. ఈ డబ్బు చాలదనుకుంటే మా చుట్టు ప్రక్కల ఇండ్లలో కూడా ట్యూషన్ చెప్పడానికి, పని చేయడానికి ఏర్పాటు చేస్తాను."

రాములు తలాడించాడు. "సరే రేపు ఉదయంరా" అని రాములును పంపేశాను. ఇల్లు చేరే సరికి సాయంకాలం ఆరయింది. పిల్లలు రాజీ, వాణీ అప్పుడే హోం వర్కు మొదలు పెట్టారు. నేను బాత్రూంలోకి వెళ్ళబోతుండగా పెద్దవాడు రవి వాళ్ళమ్మతో ఏదో చెప్పి నవ్వడం వినిపించింది.

"-ఒక పరీక్షలో బిక్షకుల్ని గురించి వ్రాయండి అని ఉంది. ఒక పిల్లవాడు సమాధానంగా వ్రాశాడు - బిక్షగాళ్ళు నిరుద్యోగ సమస్యను తీర్చటంలో చేస్తున్న సేవ గణనీయమైనది. అహ్హహ్హ"

మరునాడు ఉదయం రాములు మా యింటికి వచ్చాడు. మా పిల్లలను చూపించాను. పెద్దవాడు రవి- అయిదు; వాణీ, రాజీ- రెండు, మూడు చదువుతున్నారని చెప్పాను. నా భార్యను పిలిచి చెప్పాను. రాములు నీకు ఇంటి పనుల్లో సాయంగా ఉంటాడు.

సాయంకాలం ఇంటికి రాగానే అడిగాను. "నీకు వేరే వాళ్ళ ఇండ్లలో పని చేయాలని ఉందా" అని. వాడు తలూపాడు. నేను చుట్టు ప్రక్కల, మా కొలీగ్ ఇండ్లలో కనుక్కున్నాను. జీతం మినిమమ్ వందరూపాయలు ఇవ్వాలంటే వాళ్ళు కళ్ళు తేలవేసారు. "మధ్య తరగతి జీవులం అంతంత ఎలా ఇవ్వగలం. మీ మాట తీసివేయలేక పోతున్నాం పాతికకు మించి ఇవ్వలేం" అన్నారు.

నేను రాములుతో ఆ విషయం చెప్పాను. వాడు రెండిళ్ళలో పాతికకు వప్పుకున్నాడు.

నెల గడిచింది. నా నెల జీతంలో నుండి వాడికి నూట ఏభై ఇవ్వగా మిగిలింది మా కుటుంబానికి సరి పోతుందా? అని అనుమానం కలిగింది. నా మాట మా ఆవిడ నిజం చేసింది.

మధ్యాహ్నం భోజనం చేస్తుండగా అంది. "ఉత్త పుణ్యానికి నూట ఏభై ధారబోసేం. మన పిల్లలు ఏమంత పెద్ద చదువులు చదువుతున్నారని ట్యూషన్లు? ఎవరి ఇంటిపనులు వారు చూసుకోవడం బరువా. అయినా మన అయిదుమందికీ గట్టిగా పని చేస్తే మూడు గంటల్లో అంత పనీ అయిపోతుంది. రాములు మిగిలిన ఇండ్లలో పాతికకు చేస్తూ మన ఇంట్లో నూట ఏభైకి వప్పుకోవడం బాగా లేదండి" చూస్తూ చూస్తూ నూట ఏభై ఊరకే ఖర్చు పెట్టాలంటే మా ఆవిడకు బాధేసినట్టుంది.

ఒక కుటుంబాన్ని నిలబెట్టబోయి నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టటం నాకూ నచ్చ లేదు.

అందుకే రాముల్ని పిలిచి చెప్పేశాను.

చూడు రాములూ. ఆ రోజు ఏదో ఆవేశంలో నీకు పని చూపిస్తానని చెప్పాను. పని దొరకక నీకు నా ఇంట్లోనే పని కల్పించాను. కాని నేను మధ్యతరగతి వాడిని నీకు నూట ఏభై ఇవ్వలేను. అందరిలాగే పాతిక మాత్రం ఇవ్వగలను మరి నీఇష్టం."

అన్నాను నిర్మోహమాటంగా రెండు నెలల తరువాత రాములు మా ఇంట్లో మానేశాడు. కొన్నాళ్ళ తరువాత, రాముడు చుట్టు ప్రక్కల ఇండ్లలో కూడా పని చేయడం లేదని తెలిసింది. మరెలా బ్రతుకుతున్నాడో అనుకున్నాను.

మా ఆవిడతో కలిసి చాలా రోజుల తరువాత గుడికి వెళ్ళాను.

గుడి మొదటి మెట్టు మీద రాములు కనిపించాడు.

నా ప్రశ్నకు సమాధానం లభించింది.

అందరితో పాటు ఓ పది పైసలు వాడి గిన్నెలో వేసి వాడు నా వైపు చూడక ముందే గబగబ గుళ్ళోకి నడిచాను. ●

# సమాచారమ్



## 'కవిరాజు' శత జయంత్యుత్సవాలు

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, కవి, సంఘ సంస్కర్త 'కవిరాజు త్రిపురనేని రామస్వామిచౌదరి శత జయంత్యుత్సవాలు' ఫిబ్రవరి ఒకటవ తేదీన మద్రాసులో జరుగనున్నాయి. సర్వశ్రీ గుమ్మడి వెంకటేశ్వర రావు (అధ్యక్షుడు), ఎం.ఎస్. రెడ్డి, వి.వి. రమణయ్య రాజా, యార్లగడ్డ శంభుప్రసాద్ (ఉపాధ్యక్షులు), మల్లిక్, బి.ఎస్.ఆర్. కృష్ణ (కన్వీనర్లు) వంటి నగర ప్రముఖులు అనేకులతో ఈ మేరకు ఒక 'కవిరాజు శతజయంత్యుత్సవ మండలి' ఏర్పడింది. ఆచార్య ఎన్.జి. రంగా, ఆచార్య జి .ఎన్. రెడ్డి (వెంకటేశ్వర విశ్వవిద్యాలయం), కళా వాచస్పతి కొంగర జగ్గయ్య ప్రభృతులు పుత్సవాలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వాలలో పోటీలు నిర్వహిస్తారు.

### వచన కవితకు
## కుందుర్తి అవార్డు -1986

*వచన కవితావాది కీర్తి శేషులు కుందుర్తి ఆంజనేయులు స్మృత్యర్థం సాంస్కృతీ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కమిటీ 'కుందుర్తి అవార్డు-1986' పేరిట రాష్ట్ర స్థాయిలో వచన కవితా రచనల పోటీ నిర్వహిస్తున్నారు. వివరాలకు శ్రీ వి. శిరీష్‌కుమార్, సాంస్కృతీ సమాఖ్య, నున్న -521 212 (వయా) విజయవాడను సంప్రతించవచ్చు.*

## 'ఆనందవల్లి'కి గడియారం అవార్డు

రచన సాహిత్య వేదిక - కడప వారు ఏర్పాటు చేసి గత నాలుగేళ్ళుగా ఇస్తున్న మహాకవి స్వర్గీయ గడియారం వేంకటశేష శాస్త్రి అవార్డు 1986వ సంవత్సరానికి ఆచార్య శ్రీ బాడాల రామయ్యగారి కావ్యం — "ఆనందవల్లి"కి లభించింది. బహుమతి మొత్తం ఐదు వందల రూపాయిలు నగదు, ప్రశంసా పత్రాన్ని విజేతకు త్వరలో జరగనున్న సభలో యిస్తారు ఈ ఏటి అవార్డు నిర్ణయంలో ఆచార్య డాక్టర్ బి. రామరాజు, శ్రీ ఉత్పల, డాక్టర్ ఆచార్య భావన్ గారలు న్యాయ నిర్ణేతలుగా సహకరించారు.